ప్రపంచస్థాయి ఫోటో కవితల పోటీకి

# రాతి నేలలోనుండి ఒక మొలక

- రామా చంద్రమౌళి

9390109993

మనిషికి ఏమి కావాలో తెలియడంకంటే ఏమి వద్దో తెలియాలి

2

రాతి నేలలోనుండి విత్తనం మొలకై పుట్టినట్టు

మట్టిలోనుండి మనుషులు మనుషులుగా ఒక గ్రామం పుడ్తుంది

మొలక మొక్కై, వృక్షమై విస్తరించినట్టు

గ్రామాలు సరిహద్దులను విస్తరించుకుంటూ మహానగరాలౌతాయి -

పిడికెడు పక్షి ఒక విశాలాకాశాన్ని ఈదుతూ ఈదుతూ

తప్పనిసరై మళ్ళీ తన గూటికే తిరిగి వచ్చినట్టు

మనిషి దేశాలలో, ఖండాలలో, సముద్రాలలో ప్రవహించీ ప్రవహించీ

అంతిమంగా అనివార్యమై ఆత్మాన్వేషణలో తనను తాను పునర్నిర్వచించుకుంటాడు.. పక్షిలా

అప్పుడు.. మహావృక్షం ఆకులు ఎండి, రాలి, మట్టిలో కలిసి

మళ్ళీ మట్టే తన మూలమని గ్రహించినట్టు

యుద్ధాలను గెలుస్తూ, రక్తాలోడ్తూ, ఓడిపోతూ,

ప్రేమలూ, త్యాగాలూ, కుట్రలూ, వ్యూహాలూ

వేటాడడాలూ, వేటాడబడడాలుగా గడచి గడచి

అన్నీ ముగిసిపోతూ, మళ్ళీ జన్మిస్తూ.. పునర్జన్మిస్తూ

ఆగకుండా తిరుగుతున్న కాలచక్రం అంచుపై నిలబడి

మనిషి తన మూలాల్లోకి అభిక్రమిస్తాడు

3

అప్పుడు.. అంతిమంగా మనిషి మళ్ళీ వికసిస్తూ

ఇదిగో.. ఏదో ఒక గ్రామం పొలిమేరలోని మట్టిలో వరిమొక్కై ప్రభవిస్తాడు –

( అడ్రెస్: ప్రొఫెసర్ రామా చంద్రమౌళి, # 11-24- 498, టెలిఫోన్ భవన్ లేన్, పోచమ్మ మైదాన్, వరంగల్- 506 002, తెలంగాణ రాష్ట్రం, ఇండియా. ఇ-మెయిల్: chandramoulirama@gmail.com )

ఈ కవిత నా స్వంతమని హామీ ఇస్తున్నాను - మౌళి